




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక








శనివారం 03--01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 209 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## ఆ మాట వింటే రక్తం మరుగుతోంది కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు



2 లో

## దుర్గం చెరువు సమీపంలో భూ కబ్జా.. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు




2 లో

## శాసనసభలో గందరగోళం.. నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



2 లో

## ఖమేనీకి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు..

### పోలీసుల కాల్పుల్లో ఆరుగురు మృతి



2 లో

## 19 ఏళ్ల విద్యార్థిని మృతి.. కాలేజీ ప్రొఫెసర్, స్టూడెంట్స్‌పై కేసు నమోదు



2 లో

## బీఆర్ఎస్ఎల్పీ కీలక నిర్ణయం అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ




2 లో

## యూపీఏ ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం.. బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు



2 లో

# ప్రముఖులైనా సరే దర్శనం టికెట్ తప్పనిసరి



2 లో

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కొత్త నిబంధన అమలులోకి వచ్చింది. ప్రముఖులు సైతం ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్ కొనుగోలు ఆలయ పాలక మండలి తప్పనిసరి చేసింది. ఈ విషయమై ఆలయ అధికారులు మాట్లాడుతూ ఆలయ నిర్వహణ నిధులను పెంచడమే లక్ష్యంగా కొత్త నిబంధనను అమలులోకి తెచ్చామన్నారు. వేలాది మంది భక్తులు ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పారు. సాధారణ రోజుల్లో 30 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు అని అన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో దర్శించుకునే భక్తుల సంఖ్య 50వేలకు పైనే ఉంటోందన్నారు.

అయితే రోజులో 200ల నుంచి 300ల మంది వీఐపి, వీవీఐపీ సిఫార్సు లెటర్లతో వస్తున్నారని.. వారంతా టికెట్ కొనకుండా దర్శనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కొంత మంది ప్రోటోకాల్ పేరుతో టికెట్ లేకుండానే దర్శనాలు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆలయ ఆదాయానికి నష్టం జరుగుతోందని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విధానానికి అడ్డుకట్ట వేయాలని ధర్మకర్తల మండలిలో నిర్ణయించారన్నారు. అందుకోసం ఆలయ ఈఓ శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర ఆలయాధికారులతో సమీక్ష జరిగిందన్నారు.

# ఇకనైనా కేసీఆర్ మౌనం వీడాలి

## లేకుంటే బీఆర్ఎస్ ఖతం!- కల్వకుంట్ల కవిత..



2 లో

ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. బీజేపీ కూడా రేవంత్ వాడిన భాషను ఖండించింది. ఈ విషయంపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లాబీలో జరిగిన చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను ఉరి తీయాల్సి వస్తే.. రేవంత్ రెడ్డిని ఒకసారి కాదు.. రెండుసార్లు ఉరి తీయాలని ఘాటుగా స్పందించారు. అంతేకాకుండా పాలమూరు ప్రాంతానికి రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారన్నారు. ఉద్యమ నాయకుల గురించి ఇలా ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని చెప్పారు. ఈ సందర్భంగా ఇకనైనా కేసీఆర్ మౌనం వీడాలని కవిత కోరారు.

అధికార పక్షం నోరు మూయించాలి..

ప్రస్తుతం జరగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ పాల్గొనాలని కవిత కోరారు. అసెంబ్లీ వేదికగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా వచ్చి మాట్లాడితేనే బాగుంటుందని కవిత అభిప్రాయపడ్డారు. క ృష్ణా జలాలపై కేసీఆర్ మాట్లాడి.. అధికార పక్షం నోరు మూయించాలని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీడర్లను మరోసారి టార్గెట్ చేశారు కవిత.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం

## మండలిలో భట్టి కీలక హామీ



2 లో

ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాం.. సాధ్యమైనది త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం శాసన పరిషత్తులో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవసరాల కోసం తీసుకున్న ఈ ఈఎంఐ లకు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించకపోతే బ్యాంకులు వారి ఖాతాలు డిఫాల్ట్ జాబితాలో చేరుస్తాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 18 వ తారీఖున కూడా జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉంది. దాంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపాము. ఉద్యోగులు మాలో భాగస్వాములుగా భావించి మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు.

వయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్.. ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లించకుండా రిటైర్మెంట్ వయోపరిమితిని మూడు సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచకపోయి ఉంటే 2021 నుంచి 2023 మధ్య సంవత్సరాలలో 26,854 మంది పదవి విరమణ పొందాలి కానీ వయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్ అయ్యారని ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాడు వాస్తవాలు తెలియక కొంతమంది పాలాభిషేకాలు చేశారని అన్నారు.

## యూట్యూబర్ అన్వేష్ కేసులో కీలక మలుపు..

# ఇన్‌స్టాగ్రామ్‌కు పోలీసుల లేఖ




2 లో

'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్ కేసులో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. హిందూ దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ అన్వేష్‌పై పంజాగుట్ట పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసుకు సంబంధించి అన్వేష్‌కు చెందిన ఇన్‌స్టాగ్రామ్ యూజర్ ఐడీ వివరాలను అందించాలని కోరుతూ పంజాగుట్ట పోలీసులు ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు లేఖ రాశారు. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ నుంచి అధికారిక ప్రతిస్పందన కోసం పోలీసులు ఎదురుచూస్తున్నారు.

## ఉపాధి హామీ పథకం ప్రారంభించిన చోటే నిరసన.. ఏపీకి సోనియా, రాహుల్, ఖర్గే..




2 లో

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కాస్తా.. వికసిత్ భారత్ రోజ్‌గార్, వికసిత్ భారత్ రోజ్‌గార్, అజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ –జి రామ్ జి)గా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, దీనిపై ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది.

## దేశ రాజకీయాల్లో సంచలనం.. గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం



2 లో

దేశ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. కర్ణాటకలోని బళ్ళారి లో శుక్రవారం ఉదయం కాల్పులు కలకలం రేపాయి. ఎమ్మెల్యే భరత్ రెడ్డి సన్నిహితుడు సతీష్ రెడ్డి గన్‌మెన్ వద్ద గన్ లాక్కుని గంగావతి ఎమ్మెల్యే, అపర కుబేరుడు గాలి జనార్ధన్ రెడ్డి పై కాల్పులకు తెగబడ్డాడు. మొత్తం 8 రౌండ్ల పాటు కాల్పులు జరపగా.. జనార్ధన్ రెడ్డి త ృటిలో తప్పించుకున్నారు. ఇరు వర్గాల పరస్పర కాల్పుల్లో ఒకరు మ ృతి చెందగా.. ఇక కాల్పులు జరిపిన సతీష్ రెడ్డికి కూడా గాయాలు అయ్యాయి.



# మూసీ పునరుద్ధరణకు సీఎం గ్రీన్ సిగ్నల్..

## తొలి దశలో 21 కి.మీ, పనులు ప్రారంభం అప్పుడే!

- మూసీ పునరుద్దరణకు సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్
- శాసనసభలో మూసీపై వాడీ వేడీ చర్చ
- 2026 మార్చి 31లోగా పనులు ప్రారంభం
- నాబార్డ్ నిధులతో రూ.4,100 కోట్ల ప్రాజెక్టు
- మూసీ వెంట 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు
- గాంధీ సరోవర్–బాపుఘాట్ ప్రాజెక్టుల ప్రకటన
- అనంతగిరి నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం

మిగతా 2 లో

మూసీ నది ప్రక్షాళనపై తెలంగాణ శాసనసభలో అధికార ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుద్ధరణ గురించి మాట్లాడారు. గుజరాత్‌లో కూడా ఇలాంటి పరిస్థితి ఉంటే.. అక్కడ సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టారని అన్నారు. అందుకోసం దాదాపు 60 వేల కుటుంబాలను తరలించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ గంగానది ప్రక్షాళనకు వేలాది మందిని తరలించారని పేర్కొన్నారు. ఢిల్లీలో యమునా నదిని ప్రక్షాళన చేస్తామంటేనే బీజేపీ వాళ్లు గెలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము కూడా మూసీ ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. కాగా ఈ పాజెక్టును దశల వారీగా చేపట్టనున్నట్లు వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి.. త్వరలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 03--01-2026

# ఆ మాట వింటే రక్తం మరుగుతోంది కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

బాధ్యతయుతమైన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి  మాజీ ముఖ్యమంత్రి పట్టుకుని ఉరి తీయాలని అనడం సరికాదని తెలంగాణ జాగృతి చీఫ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన రాజీనామా ఆమోదించాలని కోరేందుకే తాను శాసనమండలికి వచ్చానని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కొట్లాడిన కేసీఆర్‌ను ఉరి తీయాలని అంటే రక్తం మరుగుతోందని అన్నారు. అలా అయితే రేవంత్ రెడ్డిని ఒక్కసారి కాదు.. రెండు సార్లు ఉరేయాలని కామెంట్ చేశారు. కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం తప్పని.. ఓ ఉద్యమ నాయకుడిపై మాట్లాడే ముందు రేవంత్ ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని కవిత అన్నారు.

అసెంబ్లీ వేదికగా కృష్ణా జలాలపై కేసీఆర్ మాట్లాడి అధికార పక్షం నోరు మూయించాలని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని ఫైర్ అయ్యారు. పార్టీ మనుగడ కొనసాగాలంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నారు. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దని అన్నారు. ఇక ఆర్థిక శాఖలో ఒక్క ఫైల్ 9 నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీ నాయకులు శాశ్వతంగా తెలంగాణ నీళ్లు ఎత్తుకెళ్లాలని చూస్తున్నారని.. ఆంధ్ర నేతలకు ఉన్న ఐక్యత తెలంగాణలో లేదని కవిత అన్నారు.

# దుర్గం చెరువు సమీపంలో భూ కబ్జా.. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు

నగరంలోని ప్రధాన పర్యాటక ప్రాంతమైన దుర్గం చెరువు ఆక్రమణల వ్యవహారంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. ఈ మేరకు చెరువు భూమిని కబ్జా చేసి అక్రమంగా దందాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇచ్చిన ఫిర్యాదుతో తాజాగా మాదాపూర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. దుర్గం చెరువు పరివాహక ప్రాంతంలోని సుమారు 5 ఎకరాల శిఖం భూమిని ప్రభాకర్ రెడ్డి అనుచరులు మట్టి, రాళ్లతో నింపి చదును చేశారు. అనంతరం ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల ద్వారా ప్రైవేట్ బస్సులు, ఐటీ కంపెనీల వాహనాలకు పార్కింగ్ లాట్ నిర్వహిస్తూ నెలకు సుమారు రూ.50 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లుగా హైడ్రా పాథమిక విచారణలో వెల్లడైంది.

దుర్గం చెరువు ఆక్రమణలు 2014 నుంచే మొదలైనట్లుగా హైడ్రా అధికారులు ఆరోపిస్తున్నారు. 10 నుంచి 15 మీటర్ల మేర లోతుగా మట్టిని నింపి అక్రమంగా స్థలాన్ని స ృష్టించారని అధికారులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు మరో వ్యక్తి వెంకట్ రెడ్డి పై బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 329(3), 3(5)తో పాటు పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ యాక్ట్ కింద మాదాపూర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, ప్రభాకర్ రెడ్డి ఆక్రమించిన భూమిలో పార్క్ చేసిన ఉన్న వాహనాలను హైడ్రా ఖాళీ చేయించింది. చెరువు సరిహద్దులను పునరుద్ధరించేందుకు అక్కడ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు.

# శాసనసభలో గందరగోళం.. నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు రెండో రోజు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభలో భారీ నిరసనకు దిగింది. శుక్రవారం ఉదయం సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ఎల్పీ నేతలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ హాల్‌లోకి ప్రవేశించారు.'కాంగ్రెస్ వచ్చింది.. రైతులను నిండా ముంచింది' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సరఫరాను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. యూరియా కొరతపై చర్చ చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని అందజేశారు.

మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్

ప్రతిపక్షాల నిరసనపై శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్ష సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయం జరగడం ఇష్టం లేనట్లు కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. ఏదైనా సమస్య ఉంటే సభలో నిర్ణీత  ఫార్మాట్లలో చర్చకు రావాలి తప్ప, ఇలా నిరసనలతో సభా సమయాన్ని వృథా చేయడం సరికాదని మంత్రి సూచించారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ వివాదం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు యూరియా అంశంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ కోరగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుకు పూర్తిగా నిరాకరించారు. క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అవకాశం ఉండదని క్లియర్ కట్‌గా హరీశ్ రావుకు చెప్పేశారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వెనక్కి తగ్గకుండా నినాదాలు కొనసాగించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రస్తుతం రైతుల సమస్యలపై ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

# ఖమేనీకి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు.. పోలీసుల కాల్పుల్లో ఆరుగురు మృతి

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రస్తుతం తీవ్ర రూపం దాల్చాయి. షియా మతాధికారుల కోట అయిన కోమ్‌కు చేరుకున్నాయి. దీంతో భద్రతా దళాలు అడ్డుకునేందుకు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు.

క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకారులు ఆందోళనలు చేపట్టారు. ప్రస్తుతం డజన్ల కొద్ది నగరాల్లో నిరసనలు వ్యాప్తి చెందాయి. టెహ్రాన్, మషద్, ఇసాహాన్, లోరెస్తాన్, ఖుజెస్తాన్ వంటి నగరాల్లో ఆందోళనలు ఉధ ృతం అయ్యాయి. అయతుల్లా ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. భద్రతా సిబ్బందితో నిరసనకారులు ఘర్షణకు దిగారు. ప్రస్తుతం నిరసనలకు సంబంధించిన ద ృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 19 ఏళ్ల విద్యార్థిని మృతి.. కాలేజీ ప్రొఫెసర్, స్టూడెంట్స్‌పై కేసు నమోదు

హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో చదువుతున్న 19 ఏళ్ల విద్యార్థిని మ ృతిచెందిన ఘటనలో కాలేజీ ప్రొఫెసర్‌తో పాటు ముగ్గురు స్టూడెంట్స్‌పై కేసు నమోదు చేశారు. మ ృతిచెందిన విద్యార్థినిపై ర్యాగింగ్, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బీఎన్ఎస్‌లోని 75, 115(2), 3(5) సెక్షన్ల కింద కేసు రిజిస్టర్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ర్యాగింగ్ యాక్ట్‌లోని సెక్షన్ 3 కింద ప్రొఫెసర్ అశోక్ కుమార్, ముగ్గురు అమ్మాయిలపై కేసు నమోదు చేశారు. ఆ ముగ్గురు అమ్మాయిలను హర్షిత, ఆక ృతి, కోమోలికగా గుర్తించారు. బాధిత విద్యార్థిని తండ్రి విక్రమ్ కుమార్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కూతురు పల్లవి డిగ్రీ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్నదని, సెప్టెంబర్ 18వ తేదీన తన కూతురిపై ముగ్గురు అమ్మాయిలు దాడి చేశారని, తన కూతురితో ప్రొఫెసర్ అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. వేధించడం, బెదిరించడం వల్ల తన కూతురు మానసికంగా ఆందోళనకు గురైందని, దాంతో ఆమె ఆరోగ్యం క్షీణించినట్లు ఆయన చెప్పారు. చికిత్సలో భాగంగా లుథియానా ఆస్పత్రికి తీసుకెళ్లారు. డిసెంబర్ 26వ తేదీన ఆమె మృతిచెందింది.

# యూట్యూబర్ అన్వేష్ కేసులో కీలక మలుపు.. ఇన్‌స్టాగ్రామ్‌కు పోలీసుల లేఖ

మొదటి పేజీ తరువాయి

స్పందించకపోతే లుక్‌అవుట్ నోటీసులు: సీఐ రామక ృష్ణ

విదేశాల్లో ఉంటూ అన్వేష్ హిందూ దేవతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు అందిన వెంటనే నోటీసులు జారీ చేస్తామని పంజాగుట్ట సీఐ రామక ృష్ణ మీడియాకు తెలిపారు. నోటీసులకు స్పందించకపోతే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

వెంటనే అరెస్ట్ చేయాలి.. నటి కరాటే కల్యాణి

ఇదిలా ఉండగా, యూట్యూబర్ అన్వేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. హిందూ దేవతలను అవమానించారని ఆరోపిస్తూ అన్వేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. హిందూ సంఘాల నేత, నటి కరాటే కల్యాణి మీడియాతో మాట్లాడుతూ, అన్వేష్‌ను భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అన్వేష్ వ్యాఖ్యలు సమాజానికి హానికరమని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాస్తామని కరాటే కల్యాణి వెల్లడించారు. హైదరాబాద్ సీపీ ఈ వ్యవహారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

కాగా, ఏపీలోని విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ 'నా అన్వేషణ' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల అతను భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల ఇటీవల వీడియో విడుదల చేశాడు. ఈ అంశంపై నెటిజన్లు, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీంతో ఆయనపై పలు ప్రాంతాల్లో కేసులు నమోదు అయ్యాయి.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం మండలిలో భట్టి కీలక హామీ

మొదటి పేజీ తరువాయి

రూ.43,154 కోట్లు బిల్స్ పెండింగ్‌లో పెట్టిన బీఆర్ఎస్

2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం మాకు వివిధ రకాల బకాయిల కింద రూ.43,154 కోట్లు బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయిందని తెలిపారు. ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే 4,575 కోట్లు ఉన్నాయి ఈ విషయాన్ని ఆర్థిక శ్వేత పత్రంలో సైతం వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ రూ.1,752 కోట్ల రూపాయలు చెల్లించాము ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ. 6,244 కోట్లు ఉన్నాయి ప్రాధాన్యత క్రమంలో ప్రతి నెల ఇబ్బంది లేకుండా చెల్లిస్తూ వెళ్తున్నామని తెలిపారు. ప్రతినెల అదనంగా ఉద్యోగుల బకాయిలను క్లియర్ చేసేందుకు రూ. 700 కోట్లకు తక్కువ కాకుండా విడుదల చేస్తున్నామని వివరించారు. మెడికల్ బిల్లులు పెండింగ్ లో పెట్టడం అమానవీయ అంశంగా మా ప్రభుత్వం భావించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న రూ.200 కోట్ల పైన మెడికల్ బిల్లులు మొత్తాన్ని క్లియర్ చేశాం, ఇకనుంచి ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు క్లియర్ చేస్తామని తెలిపారు. ఇక సప్లిమెంటరీ శాలరీ ల విషయానికొస్తే రూ. 560 కోట్లు బకాయిలు మొత్తం క్లియర్ చేశాం ఇకనుంచి సప్లమెంటరీ శాలరీ బకాయిలు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామని డివిడి సీఎం తెలిపారు.

ప్రతి నెలా టెన్షన్‌గా మొదటి తేదీన జీతాలు

ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్య సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన హెల్త్ స్కీమును వారే డిజైన్ చేసుకొని రావాలని చెప్పాం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రతి నెలా టెన్షన్‌గా మొదటి తేదీన జీతాలు చెల్లించడం కూడా గొప్ప విషయమే అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఉపాధి హామీ పథకం ప్రారంభించిన చోటే నిరసన.. ఏపీకి సోనియా, రాహుల్, ఖర్గే..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కాస్తా.. వికసిత్ భారత్ రోజ్‌గార్, వికసిత్ భారత్ రోజ్‌గార్, అజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ –జి రామ్ జి)గా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, దీనిపై ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది కాంగ్రెస్ పార్టీ.. మరోవైపు, ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టిన ప్రాంతంలోనే భారీ నిరసన కార్యక్రమానికి చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సిద్ధం అవుతున్నారు.. దీని కోసం వచ్చే నెల ఆంధ్రప్రదేశ్‌కి రాబుతోన్నారు కాంగ్రెస్ అగ్రనేతలు..

ఫిబ్రవరి 2న ఆంధ్రప్రదేశ్‌కి రానున్నారు కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే.. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లికి రానున్న కాంగ్రెస్ అగ్ర నాయకత్వం.. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు.. అయితే, ఉపాధి హామీ పథకం జాతీయ స్థాయిలో 2005లో ప్రారంభమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో 2006లో అనంతపురంలో ప్రారంభించారు.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.. 2 ఫిబ్రవరి 2006లో ఈ కార్యక్రమానికి నిర్వహించగా.. కేంద్ర ప్రభుత్వం స్కీమ్ పేరును మార్పును నిరసిస్తూ.. 20 ఏళ్ల తర్వాత అదే రోజు అంటే 2 ఫిబ్రవరి 2026న అదే గ్రామంలో నిరసన కార్యక్రమం ఏర్పాటుకు సిద్ధమైంది కాంగ్రెస్ పార్టీ

# బీఆర్ఎస్ఎల్పీ కీలక నిర్ణయం అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

అసెంబ్లీ సమావేశాల వేళ కీలక పరిణామంతో చేటుచేసుకుంది. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కుమార్ పక్షపాతి వైఖరికి నిరసనగా అసెంబ్లీ శీతాకాల సమావేశాల బహిష్కరించనున్నట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లుగా ఆయన స్పష్టం చేశారు. అయితే, సీఎం ప్రసంగం అనంతరం తమకు సభలో మాట్లాడేందుకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత కాలినడకన ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోకి వెళ్లి నిరసన తెలిపారు.

# దేశ రాజకీయాల్లో సంచలనం.. గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి

దీంతో అతడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ఫ్లెక్సీల తొలగింపుతో ఇరు వర్గాల ఘర్షణ..కాగా, మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటు సందర్భంగా ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి అనుచరులు ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి ఇంటి సమీపంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు పెట్టారు. అయితే, అక్కడే ఉన్న గాలి జనార్ధన్ రెడ్డి అనుచరులు ఇక్కడ ఫ్లెక్సీలు పెట్టొద్దని తొలగించారు. మరోచోట పెట్టుకోండని ఎమ్మెల్యే భరత్ రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. ఇక్కడే వివాదం మొదలై బళ్ళారి నగరంలో గురువారం రాత్రి ఇరు వర్గాల మధ్య ఘర్షణ తీవ్ర స్థాయికి చేరింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే భరత్ రెడ్డి అనుచరుడు సతీష్ రెడ్డి గన్‌మెన్ వద్ద ఉన్న గన్ లాక్కొని ఇరు వర్గాలకు సర్ది చెప్పేందుకు వచ్చిన ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డిపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో రాజశేఖర్ అనే యువకుడు మృతి చెందగా ప్రశాంతంగా ఉన్న నగరంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. అనంతరం ఇరువర్గాల కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేసి అందరిని చెదరగొట్టారు. ఇక ఇరు వర్గాల ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్తలు గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకోవడంతో అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మరోసారి రెండు వర్గాల మధ్య ఘర్షణ తారస్థాయికి చేరింది. రాళ్లు, బీరు సీసాలు కూడా విసురుకున్నారు. దీంతో పోలీసుల ఎస్పీ ఆదేశాలతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరపగా పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# ప్రముఖులైనా సరే దర్శనం టికెట్ తప్పనిసరి

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కొత్త నిబంధన అమలులోకి వచ్చింది. ప్రముఖులు సైతం ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్ కొనుగోలు ఆలయ పాలక మండలి తప్పనిసరి చేసింది. ఈ విషయమై ఆలయ అధికారులు మాట్లాడుతూ ఆలయ నిర్వహణ నిధులను పెంచడమే లక్ష్యంగా కొత్త నిబంధనను అమలులోకి తెచ్చామన్నారు. వేలాది మంది భక్తులు ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పారు. సాధారణ రోజుల్లో 30 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు అని అన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో దర్శించుకునే భక్తుల సంఖ్య 50వేలకు పైనే ఉంటోందన్నారు.

అయితే రోజులో 200ల నుంచి 300ల మంది వీఐపి, వీవీఐపీ సిఫార్సు లెటర్లతో వస్తున్నారని.. వారంతా టికెట్ కొనకుండా దర్శనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కొంత మంది ప్రోటోకాల్ పేరుతో టికెట్ లేకుండానే దర్శనాలు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆలయ ఆదాయానికి నష్టం జరుగుతోందని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విధానానికి అడ్డుకట్ట వేయాలని ధర్మకర్తల మండలిలో నిర్ణయించారన్నారు. అందుకోసం ఆలయ ఈఓ శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర ఆలయాధికారులతో సమీక్ష జరిగిందన్నారు. సిఫార్సు లెటర్లతో వచ్చే ప్రతిఒక్కరూ టికెట్ కొనాల్సిందేనని అంగీకారనికి వచ్చారని పేర్కొన్నారు.

అయితే ఈ నిర్ణయాన్ని ముందుగా ధర్మకర్తల మండలి నుంచే అమలు చేయాలని చైర్మన్ రాధాకృష్ణ సూచించారని అధికారులు తెలిపారు. అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని ఏడీసీఎల్ చైర్ పర్సన్, ఎండీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులను జారీ చేశారని వెల్లడించారు. కొత్త నిబంధనతో అమ్మవారి సేవా కార్యక్రమాలు, యాత్రికుల సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూపీఏ ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం.. బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు

తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా  జలాల విషయంలో జరిగిన అన్యాయానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలే ప్రధాన కారణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఇవాళ ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నిందలు వేయడం ఆ రెండు పార్టీలకు అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అబద్ధాల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడంలో ఆ రెండు పార్టీలు ఒకదాన్ని మించి మరొకటి వ్యవహరిస్తున్నాయని బండి సంజయ్ మండిపడ్డారు.

ఇక కృష్ణా నదిలో ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న 811 టీఎంసీల నీటిలో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని అంగీకరించి సంతకం చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా.. అని బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణకు రావలసిన న్యాయమైన వాటాను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ఆరోపించారు. యూపీఏ హయాంలో జరిగిన రాష్ట్ర విభజన చట్టంలోని అశాస్త్రీయ నిబంధనల వల్లే తెలంగాణకు నీటి పంపకాల్లో అన్యాయం జరిగిందని బండి సంజయ్ గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ చేసిన తప్పులను ప్రస్తుతం మోదీ ప్రభుత్వం సరిదిద్దుతోందని, తెలంగాణకు న్యాయం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో కేంద్రం ఎప్పుడూ వివక్ష చూపలేదని.. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిన వారే నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగ ఉందని బండి సంజయ్ చురకలంటించారు.

# మూసీ పునరుద్ధరణకు సీఎం గ్రీన్ సిగ్నల్.. తొలి దశలో 21 కి.మీ, పనులు ప్రారంభం అప్పుడే!

మొదటి పేజీ తరువాయి

మొదట దశలో 21 కిలోమీటర్లు..

మూసీ ప్రక్షాళనలో భాగంగా మొదటి దశలో 21 కిలోమీటర్లు మేర పనులు ప్రారంభించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గండిపేట, హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు తొలి దశ మూసీ నది అభివ ృద్ధి చేస్తామని చెప్పారు. 2026 మార్చి 31 కల్లా తొలి దశ పనులు ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. కాగా, సంక్రాంతిలోగా మొదటి దశ మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు డీపీఆర్‌పై.. స్పష్టత ఇస్తామన్నారు. కాగా, నాబార్డ్ నుంచి తీసుకున్న రూ.4,100 కోట్లతో ఈ పనులు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు..

గండిపేట నుంచి గౌరెల్లి వరకు.. మొత్తం 51 కిలోమీటర్ల మేర మూసీ నది అభివ ృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అదే విధంగా 51 కిలోమీటర్ల పొడవునా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని చెప్పారు. కాగా, మీర్‌ఆలం ట్యాంక్ కూడా మూసీ అభివ ృద్ధిలో భాగమేనని.. ఈ ట్యాంక్‌పై రూ. 450 కోట్లతో బ్రిడ్జ్ నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అక్కడ గాంధీ సరోవర్ ప్రాజెక్టు..

తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందని చెప్పారు సీఎం రేవంత్. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందని.. అందుకే మూసీ, ఈసీ నదులు కలిసే ప్రదేశంలో బాపుఘాట్ నిర్మిస్తామని ప్రకటించారు. అక్కడ గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ చేపట్టాని వెల్లడించారు. ఈ సందరరేగా నదీ పరివాహక ప్రాంతంలోనే అభివ ృద్ధి జరుగుతుందని సీఎం నొక్కి చెప్పారు. ఇక జలవనరులను కలుషితం చేసి, కబ్జాలు చేసి ఫాంహౌస్‌లు నిర్మించారని.. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారని ప్రతిపక్షాలపై రేవంత్ మండిపడ్డారు. అందుకే ఆ డ్రైనేజీలను కూలగొట్టి, కబ్జాలపై చర్యలు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఇకనైనా కేసీఆర్ మౌనం వీడాలి.. లేకుంటే బీఆర్ఎస్ ఖతం! మళ్లీ టార్గెట్ చేసిన కల్వకుంట్ల కవిత..

మొదటి పేజీ తరువాయి

పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో అక్రమాలకు పాల్పడిన వారిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా చేయడం అన్యాయమని.. హరీశ్ రావును ఉద్దేశించి విమర్శించారు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ మనుగడ సాగించాలంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నారు కవిత.



పిల్ల కాకులకేం తెలుసు..

నదీ జలాల విషయాన్ని పిల్లకాకులకు వదిలేయవద్దని.. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి కల్వకుంట్ల కవిత అన్నారు. అంతేకాకుండా ఆర్థిక శాఖలో ఒక్కో ఫైల్ 9 నెలలుగా పెండింగ్‌లో ఉందని విమర్శించారు. ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు శాశ్వతంగా తెలంగాణ నీళ్లు ఎత్తుకెళ్లాలని చూస్తున్నారని.. ఆంధ్ర నేతలకు ఉన్న ఐక్యత తెలంగాణలో లేదని కవిత ఘాటుగా విమర్శించారు. ఇక భవిష్యత్తులో తెలంగాణ జాగృతి మళ్లీ యాక్టివ్ అయితే.. బీఆర్ఎస్‌కు గడ్డుకాలం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. అందుకే పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కేసీఆర్‌పైనే ఉందని తేల్చి చెప్పారు.

అందుకే అసెంబ్లీకి వచ్చాను..

కాగా, తాను ఎమ్మెల్సీ పదవికి సెప్టెంబర్ 3వ తేదీనే రాజీనామా లేఖ సమర్పించానని చెప్పిన కవిత.. దాన్ని ఆమోదించాలని మండలి చైర్మన్‌ను కోరేందుకు అసెంబ్లీకి వచ్చానని చెప్పారు. మండలిలో చివరిసారిగా మాట్లాడేందుకు అనుమతి కోరానని తెలిపారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
www.edikadanijam.com

# ఏబీ బర్ధన్ పోరాటలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### కుక్కునూరు మండల సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య



ఇది కద నిజం,కుక్కునూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ పోరాటాలు, ఉద్యమాల స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆ పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య అన్నారు. బర్ధన్ 10వ వర్ధంతిని కుక్కునూరు మండల సీపీఐ కమిటీ ఆధ్యర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏబీ బర్ధన్ పోరాటాలు చేసి పార్టీలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని వెల్లడించారు. అలాగే, కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి చట్టాలు రూపకల్పన చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఏబీ బర్ధన్ అడుగు జాడల్లో నడవాలని లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ బాబు, కురాకుల బాబూరావు, సోడే నాగేష్, రమేష్, సోడే ఇరమయ్య, ఉంగ, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిగడ్డలో రైలు కింద పడి వ్యక్తి మృతి



ఇది కద నిజం, నవాబుపేట్: వికారాబాద్ జిల్లా నవపేట్ మండల్‌కు చెందిన చాకలి నాగరాజు అనే వ్యక్తి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వికారాబాద్‌చిట్టిగడ్డ రైల్వే ట్రాక్‌పై శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో బాంబే ఎక్స్ప్రెస్ రైలు కింద పడి ఆయన మృతి చెందారు. సమాచారం అందుకున్న వెంటనే జీఆర్‌పీ పోలీసులు, నవాబుపేట్ పోలీస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు తీవ్ర మనస్థాపంతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం చేసిన హైకోర్టు న్యాయమూర్తి



ఇది కద నిజం, యాదాద్రి :యాదగిరిగుట్టలో కొలువైన లక్ష్మీనరసింహస్వామివారిని పంజాబ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి షాలిని సింగ్ నాగ్పాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను జస్టిస్ షాలిని సింగ్ నాగ్పాల్‌కు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం ఆమె ఆలయ విశిష్టతను, అభివృద్ధి పనులను తెలుసుకున్నారు.

# జగ్గయ్యపేట లో స్వామి వారి ప్రచార రథం



ఇది కద నిజం:ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా, ఈ దేవస్థానం సనాతన ధర్మం యొక్క మహత్తును, హిందూ ఆచారాలు-సంప్రదాయాలను మరియు భక్తి తత్వాన్ని ప్రజలలో మరింత




లోతుగా నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రచార రథం ద్వారా వివిధ గ్రామాలు, పట్టణాలు మరియు మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తోంది. ఈ ప్రచార రథం ద్వారా శ్రీ స్వామి వారి విశిష్టత, ధార్మిక సందేశాలు, భక్తి గీతాలు మరియు ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో ధార్మిక చైతన్యం పెంపొందించబడుతోంది. ఈ క్రమంలో, ఈ రోజు జగ్గయ్య పేటలో ఈ దేవస్థానం ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే గారి సమక్షములో శ్రీ స్వామి వారి ప్రచార రథం ఊరేగింపు అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో మరియు ఘనంగా నిర్వహించబడింది. వేదోక్త విధానాలు, ఆగమ శాస్త్రోక్త నియమాలను అనుసరించి, మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణలు మరియు సంప్రదాయ ఆచారాలతో ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని, తేది 03.01.2025 కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి అపార కృపాశీస్సులను పొందనున్నారు. ఈ దేవస్థానానికి చెందిన అర్చక స్వాములు, వేద పండితులు మరియు సిబ్బంది సమన్వయంతో, శాస్త్రోక్తంగా మరియు అత్యంత వైభవంగా ప్రచార రథం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. జె క్రిష్ణ సహాయ కార్యనిర్వహనధికారి గారు నోడల్ అధికారిగా వ్యవహరించారు. శ్రీరామ్ రాజ గోపాల్ తాతయ్య ఎమ్మెల్యే జగ్గయ్యపేట, జిల్లా దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# TET మినహాయింపుతో లక్షల మందికి ఉద్యోగాలు

### టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో మినహాయింపు అమలులోకి వస్తే రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభిస్తాయి : ఏ.వి.ఎన్. రెడ్డి



ఇది కద నిజం: శాసనమండలి సభ్యులు ఏ.వి.ఎన్. రెడ్డి శాసనమండలిలో టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్, అంటే TET మినహాయింపు అంశంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల్లో TETను తప్పనిసరి చేయడం వల్ల D.El.Ed, B.Ed పూర్తిచేసిన వేలాది అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని ఆయన తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం కూడా ఈ నిబంధన ఉపాధ్యాయ నియామకాలకు అడ్డంకిగా మారుతోందన్నారు. ఈ అంశంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఇప్పటికే వినతిపత్రం సమర్పించామని, రైట్ టు ఎడ్యుకేషన్ చట్ట సవరణ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లామని ఏ.వి.ఎన్. రెడ్డి చెప్పారు. ఇది ఉపాధ్యాయుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన విషయం అని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే ప్రత్యేక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆయన సూచించారు. TETలో మినహాయింపు అమలులోకి వస్తే రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి మినహాయింపులు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు. రైట్ టు ఎడ్యుకేషన్ చట్టంలోని సెక్షన్ 23(2) ప్రకారం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చే వెసులుబాటు ఉందని ఏ.వి.ఎన్. రెడ్డి తెలిపారు.

# బహదూర్‌పురాలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదన

ఇది కద నిజం,బహదూర్‌పురా:అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బహదూర్‌పురా నియోజకవర్గ నాయకులు స్వాగతించారు. ఈ క్రమంలో బహదూర్‌పురా తహశీల్దార్ కార్యాలయం వెనుక అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మించి, నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటకు తరలించాలని ప్రతిపాదన చేశారు. ప్రస్తుతం బహదూర్‌పురా నియోజకవర్గంలో సరిపడా ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ, అగ్నిమాపక శాఖ, సెట్విన్, రిజిస్ట్రేషన్ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని, దీని వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.బహదూర్‌పురా పోలీస్ స్టేషన్ మరియు తహసీల్దార్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి గతంలో తెలంగాణ పోలీస్ శాఖకు క్వార్టర్ల నిర్మాణానికి కేటాయించబడిందని, అయితే కొన్నేళ్లుగా అవి నిరుపయోగంగా మారి ఎలాంటి పోలీసు కుటుంబాలు అక్కడ నివసించడం లేదని పేర్కొన్నారు. ఈ భూమిని సమర్థవంతంగా వినియోగించి ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మించాలని, అందులో బహదూర్‌పురా నియోజకవర్గానికి చెందిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ విషయాలను టీపీసీసీ ఎన్నికల కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ మరియు బహదూర్‌పురా నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్యే అభ్యర్థి పి. రాజేష్ కుమార్ తెలిపారు.

# ఉత్తమ సేవా పతకానికి బాలానగర్ ఎస్ఐ హాజీ మియా ఎంపిక..!

ఇది కద నిజం: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా విధులు నిర్వహిస్తున్న హాజీ మియాకు రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించింది. విశేషమైన, ఉత్తమ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఆయనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ సేవా పతకం'ను ప్రకటించింది. తెలంగాణ పోలీస్ శాఖలో చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసే అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారాలలో ఉత్తమ సేవా పతకం ఒకటి. హాజీ మియా చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పతకానికి ఎంపికయ్యారు.

సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. "తెలంగాణ పోలీస్ శాఖకు విశేషమైన సేవలందించినందుకుగాను బాలానగర్ ఎస్ఐ హాజీ మియా ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం మాకు గర్వకారణం. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో పనిచేసే అధికారులకు ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా లభిస్తుంది. ప్రతి పోలీస్ అధికారి చట్ట పరిధిలో ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలి. విధుల్లో రాణించి పతకాలు పొందడం అనేది మన జీవితంలో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. హాజీ మియా ఎంపిక తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శప్రాయం" అని పేర్కొన్నారు. ఎస్ఐ హాజీ మియా రాబోయే రోజుల్లో మరింత ఉన్నతమైన సేవలు అందించాలని సీఐ రాజు ఆకాంక్షించారు.




# కాల్వలోకి పల్టీ కొట్టిన స్కూల్ బస్సు..



ఇది కద నిజం ,పెనుబల్లి: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణేశ్‌పాడు, ఎల్‌ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణేశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా..




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. క్లాస్ చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మేకర్స్ తాజాగా ఈ సినిమాలోని 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా తనదైన మాస్ బీట్స్‌తో స్వరపరిచిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించగా, స్వాతిరెడ్డి తన గాత్రంతో పాటకు మరింత హుషారుని తీసుకువచ్చారు. రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రం కిషోర్ తిరుమల మార్కు ఎమోషన్స్‌తో పాటు, రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా సాగే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.

# ఇకపై అలా చేయను



"ఇకపై ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయాలనుకోవట్లేద"ని అంటోంది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఈ ఏడాది 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' సినిమాలతో డబుల్ ట్రీట్ ఇవ్వడానికి సన్నద్ధమవుతోందీ భామ. ఓవైపు వ ృత్తిపరంగా వైవిధ్యమైన కథలతో ప్రయాణిస్తూనే.. తల్లిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అలియా.. మాత ృత్వం తనని ఎలా మార్చిందో కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత వ ృత్తిలో చాలా మార్పులు వచ్చాయి. నా బిడ్డ గురించి పట్టించుకోవాలి కాబట్టి.. పనిలో వేగం తగ్గిపోయింది. అయినా త ృప్తిగా, సంతోషంగానే ఉన్నా. ఒకే సినిమా చేస్తూ.. ఎంచుకున్న పాత్రకు న్యాయం చేస్తున్నా. ఇంతక ముందు ఒకేసారి పలు సినిమాల్ని అంగీకరించేదాన్ని. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం సవాలుతో కూడిన విషయం. ప్రస్తుతం నేను నటిస్తున్న 'ఆల్ఫా' చిత్రంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నా. బిడ్డ పుట్టిన తర్వాత ఇలా చేయడం ఉత్సాహంగా ఉంది. ఎందుకంటే ఇది నా శరీరం సత్తా ఏంటో నాకు చూపిస్తుంది. నా శరీరం పట్ల గౌరవాన్ని పెంచింద"ని చెప్పుకొచ్చింది.

# అడ్వాన్స్ బుకింగ్స్‌లో విజయ్ 'జన నాయగన్' దూకుడు.

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'జన నాయగన్'. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే తమిళ వెర్షన్‌కు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. వీటిద్వారా ఇప్పటివరకూ రూ.15 కోట్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. విజయ్ నటిస్తున్న చివరి సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి.



తెలుగులో విజయవంతమైన 'భగవంత్ కేసరి'కి రీమేక్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారని ఎప్పటినుంచో ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఈ క్రమంలో దర్శకుడు హెచ్.వినోద్ స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు. వచ్చి సినిమా చూడండి' అని అన్నారు. జనవరి 3న ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బ ృందం ప్రకటించింది. అది వస్తే చాలా విషయాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ డేట్ ఫిక్స్..



మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందరరేగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12, 2026న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.